



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం, ఆగస్టు 3, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## మూడో స్థానానికి భారత్ పరుగులు

- బలమైన ఆర్థికశక్తిగా ఎదుగుతున్న భారత్
- త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఆవిర్భావం
- స్వదేశీ ఉత్పత్తుల విప్లవానికి నడుం బిగించాలి
- అన్ని రాజకీయ పార్టీలు విభేదాలను విస్మరించి సహకరించాలి
- భారత్‌ది డెడ్ ఎకానమీ అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై మోడీ విసుర్లు

వారణాసి: దేశ ప్రజానీకం స్వదేశీ స్ఫూర్తిని అవలంభించాలి. స్థానిక ఉత్పత్తుల కొనుగోళ్లతో వాటికి మద్దతు ప్రకటించాలని ప్రధాని నరేంద్ర మోడీ కోరారు. తమ పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసికి శనివారం వచ్చిన ప్రధాని ఇక్కడ బహిరంగ సభలో మాట్లాడారు. ప్రపంచ స్థాయిలో ఆర్థిక అనిశ్చితి, సంక్షోభం ఉన్న దశలో స్థానిక ఉత్పత్తులకు పెద్ద పీట వేయడం మన బాధ్యత , ఇదే దేశానికి నిజమైన సేవ అవుతుందని పిలుపు నిచ్చారు. అమెరికా అధ్యక్షులు భారత్ ఓ డెడ్ ఎకానమీ అని వ్యాఖ్యానించడం, పాతిక శాతం సుంకాల విధింపును మోడీ పరోక్షంగా ప్రస్తావించారు. స్వదేశీకి ప్రాధాన్యతతో

(మిగతా 2వ పేజీలో)



## బీసీలకు 32 శాతమే రిజర్వేషన్లు ఇచ్చే కుట్ర

- ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటే ఊరుకోం
- ఇందిరాపార్కు బీసీల మహాధర్నాలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- సీఎం చిత్తశుద్ధి నిరూపించుకోవాలి: ఎన్.రాంచందర్‌రావు

# ఒలింపిక్స్ పతకం లక్ష్యం

- స్పోర్ట్స్ కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి .. రాష్ట్రంలో అత్యుత్తమ క్రీడాకారులను తయారు చేస్తాం
- అందుకే కొత్త క్రీడా విధానం తీసుకొస్తున్నాం .. పాలసీ అమలుకు అనుభవజ్ఞులు, నిష్ణాతులతో గవర్నింగ్ బోర్డు
- పీపీపీ పద్ధతిలో కలిసి పనిచేస్తామని వెల్లడి .. వివిధ క్రీడలకు సంబంధించి పలు సంస్థలతో ఎంఓయూలు




హైదరాబాద్: 'ఒలింపిక్స్ నిర్వహించేందుకు మన వద్ద నిధులు, వేదికలు, అన్ని వనరులు, హైదరాబాద్ నగరంలో ఉన్నాయి. కానీ ఇంతా చేసి మనం ఒక్క స్వర్ణ పతకం కూడా గెలవలేకపోతే మన ముఖం ప్రపంచానికి ఎలా చూపిస్తాం? అందుకే మున్ముందు రాష్ట్రంలో అత్యుత్తమ క్రీడాకారులను తయారు చేయాలని నిర్ణయించుకున్నాం. ఈ క్రమంలోనే కొత్త క్రీడా విధానాన్ని తీసుకొచ్చాం'అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తొలిసారి అత్యంత ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్ హెచ్ఐసీసీలో క్రీడా సదస్సు(స్పోర్ట్స్ కాంక్లేవ్) నిర్వహించింది. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన చర్చాగోష్టిలో ఒలింపిక్ పతక విజేతలు అభినవ్ బింద్రా, గగన్ నారంగ్, ప్రపంచ చాంపియన్‌షిప్ మెడలిస్ట్ అంజూ బాబీ జార్జ్, మాజీ వాలీబాల్ ప్లేయర్ రవికాంత్ రెడ్డి పాల్గొని రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి ఉన్న అవకాశాలపై తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. పలువురు మాజీ క్రీడాకారులు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్త స్పోర్ట్స్ పాలసీని ప్రభుత్వం ప్రకటించింది. సదస్సు ముగింపు కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. 'క్రీడల్లో రాజకీయ జోక్యం లేకుండా ఉండేందుకు ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్యం

(మిగతా 2వ పేజీలో)



## ఢిల్లీ యాత్రల్లో రేవంత్‌రెడ్డి హాఫ్ సెంచరీ



## కేటీఆర్ పరువు నష్టం కేసు.. మంత్రి సురేఖకు నాంపల్లి కోర్టు షాక్

## కూడబలుక్కొని కుట్రలు

- తెలంగాణకు వ్యతిరేకంగా బిఆర్ఎస్, బిజెపి, టిడిపి కుమ్మక్కు
- పదేళ్లు బిఆర్ఎస్ మౌనంతోనే తెరపైకి బనకచర్ల
- పోలవరం, బనకచర్ల సంగతి తేలుస్తాం ఎంతటి
- ఉద్యమానికైనా సిద్ధం : డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క



నాగర్ కర్నూల్ : తెలంగాణపై కూడబలుక్కొని బిఆర్ఎస్, బి జెపి, టిడిపి కుట్రలు, కుతంత్రాలు చేశాయ ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జి ల్లా, కొల్లాపూర్ నియోజకవర్గంలో శనివా రం పలు అభివృద్ధి కార్యక్రమాల భూమి పూ జా కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పత్రాలను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. అనంతరం కొల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. బిజె పి, బిఆర్ఎస్, టిడిపిపై నిప్పులు చెరిగారు. బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కై ఖమ్మం జిల్లాలో ని ఏడు మండలాలను ఎపిలో కలిపేందుకు

(మిగతా 2వ పేజీలో)



## మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు

- రూ. 10 లక్షల జరిమానా విధిస్తూ ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు
- బాధితురాలికి రూ. 7 లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశం
- నిన్న దోషిగా తేల్చిన ప్రత్యేక న్యాయస్థానం



## 70-100 స్థానాల్లో ఫలితాలు తారుమారు

- మా వద్ద వంద శాతం ఆధారాలున్నాయి
- వాటిని త్వరలోనే బయటపెడతాం
- ఇది అణుబాంబు వంటిది.. ఇక ప్రకంపనలే
- పూర్తిగా నిర్వీర్యమైన ఎన్నికల కమిషన్
- కాంగ్రెస్ లీగల్ సదస్సులో రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,: "గత (2024) లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది. కనీసం 70 నుంచి వంద స్థానాల్లో ఫలితాలను తారుమారు చేశారని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఎన్నికల ఫలితాలను ఎలా తారుమారు చేశారో చెప్పడానికి మా వద్ద నూటికి నూరు శాతం ఆధారాలున్నాయి. వాటిని త్వరలో బయట పెడతాం. ఇది ఓ ఆటంబాంబు వంటిది" అని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఆరోపించారు. ఎన్నికల్లో రిగ్గింగ్‌పై తమకు ఎప్పటి నుంచో అనుమానాలు ఉన్నాయని, కానీ, ఇప్పుడు ఆధారాలు లభించాయని తెలిపారు. రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లపై ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో కాంగ్రెస్ పార్టీ న్యాయ, మానవ హక్కులు, సమాచార హక్కు విభాగం శనివారం వార్షిక సదస్సును నిర్వహించింది. ఈ సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. మోదీ అతి తక్కువ మెజారిటీతో ప్రధాన మంత్రి అయ్యారని, 10–15 నియోజకవర్గాల్లో రిగ్గింగ్ జరిగి ఉండకపోతే ఆయన ప్రధాన మంత్రి అయి ఉండేవారు కాదని వ్యాఖ్యానించారు. "అసలు దేశంలో ఎన్నికల కమిషన్ అనేదే లేదన్నట్లుగా మా వద్ద ఆధారాలున్నాయి. వాటిని దేశం

(మిగతా 2వ పేజీలో)





# రామంతపూర్ స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**గ్రాడ్యుయేషన్ డే విద్యార్థి జీవితంలో ఒక గౌరవప్రదమైన ఘటన: ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి**

**సక్సెస్ కావాలంటే విద్యతో పాటు టాలెంట్ ఎంతో అవసరం: డా" గాదరి కిషోర్ కుమార్**

**గ్రాడ్యుయేట్ వరకు విద్యార్థి జీవితంలో ఉత్తేజకరమైన కొత్త అధ్యాయానికి నాంది ఐ కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్**

రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి : రామంతపూర్ విజయస్ ఇంద్ర కన్వెన్షన్ హాల్లో స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు విద్యార్థినిలు ఆటపాటలతో సందడి చేశారు ఈ గ్రాడ్యుయేషన్ డే వేడుకకు ముఖ్య అతిధులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్, మిస్ యూనివర్స్ మోడల్ బ్రాండ్ అంబాసిడర్ డాక్టర్ సృజన, మిస్ ఇండియా ఏసియా పసిఫిక్ షో కోచ్ మోడల్ డాక్టర్ సుధ, డైరెక్టర్ సుధా పవన్, కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ చేతుల మీదుగా 120 మంది విద్యార్థినీలకు గ్రాడ్యుయేషన్ పట్టాల అందించారు, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ అనేది విద్యార్థి జీవితంలో ఒక గౌరవప్రదమైన సంఘటన ఇది ముందుకు సాగడానికి ఒక మెట్టుగా పనిచేస్తుందినీ జీవితంలో ముందుకు సాగడానికి ఒక మెట్టుగా పనిచేస్తుందని విద్యార్థి నుండి గ్రాడ్యుయేట్ వరకు మీ జీవితంలో ఒక ఉత్తేజ కరమైన కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని అన్నారు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ విద్యతో పాటు ప్రతి ఒక్కరూ సక్సెస్ ని నమ్ముకుని సక్సెస్ కావడానికి ప్రతి ఒక్కరు ప్రయత్నించాలి అన్నారు, అద్భుతమైన ఆనందంతో ఈ కార్యక్రమాన్ని గొప్ప వాతావరణాన్ని తీసుకొచ్చారని అన్నారు, గ్రాడ్యుయేషన్ అనేది ఒక కొత్త ప్రయాణం ప్రారంభమయ్యే సమయం కొత్త లక్ష్యాలను చేరుకోవడానికి ఇదొక మంచి అవకాశం అన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ,స్ఫూర్తి ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు




# మంత్రాలచెరువు వద్ద కామధేను సహిత శ్రీకృష్ణ భగవాన్ విగ్రహం

**సహకరిస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన యాదవ సంఘం నేతలు**

బాలాపూర్, వార్త మిర్రర్ : జిల్లేలగూడ / మీర్ పేట్ లోని యాదవ కులస్తులు ఆధ్వర్యంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంత్రాల చెరువు దగ్గర కామధేను సహిత శ్రీకృష్ణ భగవాన్ విగ్రహంలి నిర్మాణం కొరకు స్థలం కేటాయించి, సహకరిస్తున్న తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా ఆమె స్వగృహం శ్రీనగర్ కాలనీలో కలిసి యాదవ సంఘం నాయకులు కండువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. సబితారెడ్డి మాట్లాడుతూ (జిల్లేలగూడ ) మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మొత్తం యాదవ కులస్తులందరూ ఏకమై మంత్రాల చెరువు దగ్గర లిలికామధేను సహిత శ్రీ





కృష్ణ భగవాన్ విగ్రహంలి నిర్మాణం చేపట్టాలని ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. చందన చెరువు వద్ద అన్ని కులాలకు సంబంధించిన విగ్రహాలు నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. యాదవులు కూడా సాధ్యమైనంత త్వరగా విగ్రహం నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.. ఈకార్యక్రమంలో శ్రీ కృష్ణ విగ్రహం నిర్మాణం కమిటీ సభ్యులు లిలిజెనిగె జంగయ్య యాదవ్, బచ్చనబోయిన కాశిరాంయాదవ్, ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, అబ్బనమోని గోపి యాదవ్, వర్ధం నాగేశ్ యాదవ్, జెనిగె శ్రీశైలం యాదవ్, మరియు జిల్లేలగూడ / మీర్ పేట్ యాదవకుల పెద్దలు రాసాల నర్సింగ్ రావు యాదవ్, మద్ది యాదగిరి యాదవ్, తొలిసూరి నర్సింహ యాదవ్, మద్ది శ్రీనివాస్ యాదవ్, బెల్లి మల్లేష్ యాదవ్, మెట్టు సూదిప్ యాదవ్ లు పాల్గొన్నారు.

# ఢిల్లీ యాత్రల్లో రేవంత్‌రెడ్డి హాఫ్ సెంచరీ



హైదరాబాద్: ఢిల్లీ యా త్ర ల్లో రేవంత్ రెడ్డి హాఫ్ సెంచరీ పూర్తి చే శారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. అధికారంలో వచ్చిన 20 నెలల్లో 50 సార్లు ఢిల్లీకి పోయిన రే వంత్ రెడ్డితో రాష్ట్రానికి పైసా ప్రయోజనం కలగలేదని చెప్పారు. ఢిల్లీ బాసుల కాళ్ల ద గ్గర తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పె ట్టారని ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఫై ల్స్‌తో కాకుండా ఫ్లైట్ బుకింగ్స్‌తో రా ష్ట్రా న్ని పాలిస్తున్న రేవంత్ రెడ్డి టూరిస్ట్ సిఎం గా దేశ చరిత్రలో మిగిలిపోతారని చె ప్పా రు. ఫ్లైట్ టికెట్‌లు బుక్ చేసుకోవడం, ఢిల్లీ కి అప్ అండ్ డౌన్ చేయడం, వచ్చేటప్పుడు ఖాళీ చేతులతో ఊపుకుంటూ రావ డం అనే మూడు పనులను సిఎం అయినప్పటి నుంచి రేవంత్ రెడ్డి పట్టుదల తో చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పాలించే ముఖ్యమంత్రి కావాలి కానీ, ఢిల్లీకి విహార యాత్ర లు చేసే టూరిస్ట్ సిఎం అవసరం లే దరి అ న్నారు. ముగ్గురు యజమానుల ముద్దుల బానిస అయిన రేవంత్ రెడ్డి తన మొదటి బాస్ రాహుల్ గాంధీకి నోట్ల కట్టల మూటలు మోస్తూ పదవిని కాపాడుకుంటున్నారని ఆరోపించారు. రెండో యజమాని మోడీ కి సన్నిహితులైన వ్యాపారవేత్తలకు తెలంగాణ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి కేసుల నుంచి తప్పించుకుంటున్నారని, ఇక మన అన్నదాతల కడుపు కొట్టి తెలంగాణ జల సంపదను తన మూడో యజమాని చంద్రబాబుకు దోచి పెడుతున్నారన్నారని పేర్కొన్నారు. తెలంగాణ సోయి లేని రేవంత్ రెడ్డి బానిస మనస్తత్వంతో త్యాగాల పునాదులపై పురుడు పోసుకున్న తెలంగాణ నిలువు దోపిడికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఢిల్లీ వెళ్లి ఏం సాధించారో శ్వేతపత్రం విడుదల చేయాలి**

ఢిల్లీ యాత్రలతో రాష్ట్రానికి సాధించింది ఏమిటో దమ్ముంటే రేవంత్ రెడ్డి శ్వేత పత్రం విడుదల చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. 50 సార్లు ఢిల్లీ బాసుల గుమ్మం తొక్కిన రేవంత్ రెడ్డి, ఒక్క కొత్త ప్రాజెక్టుకు అనుమతులు కానీ, అదనంగా కేంద్రం నుంచి నిధులు తేవడం లేదంటే రాష్ట్రం కోసం ఓ ప్యాకేజీ అయినా సాధించారా..? అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మించే బనకచర్లతో మన వ్యవసాయ రంగం పెను సంక్షోభంలోకి కూరుకుపోతుందని యావత్ తెలంగాణ తల్లిడిల్లుతుంటే రేవంత్ రెడ్డి మాత్రం గురువు చంద్రబాబుకు వ్యతిరేకంగా పల్లెత్తు మాట కూడా మాట్లాడడం లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకపోవడంతో సాగునీళ్లు రాక రైతన్నలు ఇబ్బందులు పడుతుంటే సిఎంకు సోయి లేదని మండిపడ్డారు. పండించిన పంటలకు మార్కెట్‌లో మద్దతు ధర లేక, పొలాల్లో చల్లడానికి యూరియా దొరక్క అన్నదాతలు అరిగోస పడుతుంటే రేవంత్ మాత్రం ఫోటో షూట్లు, వీడియోలు, విందు రాజకీయాలతో జల్సాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాల ఊసు లేదని, జాబ్ క్యాలెండర్ల జాడ లేదని పేర్కొన్నారు. రుణమాఫీ కాలేదు. రైతు భరోసా రాలేదు.. తులం బంగారం ఊసు లేదు.. రూ.4 వేల ఫించన్ జాడ లేదు.. గురుకులాల గోడు పట్టదు%ొ% గురుకుల విద్యార్థుల ఆకలి కేకలు ఆగడం లేదని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం 3 రోజుల్లో 3 ఫ్లైట్‌లు ఎక్కుతున్నారు%ొ% దిగుతున్నారని విమర్శించారు. 50 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టిన రేవంత్ రెడ్డి, తెలంగాణకు తెచ్చింది ఏమీ లేదని, శుష్కప్రియాలు..శూన్య హస్తాలే అని కెటిఆర్ పేర్కొన్నారు.

## బీసీలకు 32 శాతమే రిజర్వేషన్లు ఇచ్చే కుట్ర

హైదరాబాద్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో ఆయా వర్గాలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేయాలని చూస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. ప్రతిపాదిత 42 శాతం రిజర్వేషన్లు బీసీలకే ఇవ్వాలని అందులో 10 శాతం ముస్లింలకు ఇస్తామంటే ఊరుకోబోమని తేల్చి చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం యథాతథంగా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన బీసీల మహాధర్నాలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. 42 శాతం రిజర్వేషన్లు అని చెప్పి, వాస్తవంగా 32 శాతం రిజర్వేషన్లతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల గొంతు కోసే కుట్ర చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్‌నాయకులు అసత్య ప్రచారం చేస్తూ, ఢిల్లీకి వెళ్లి ధర్నా చేసే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక మతపరమైన రిజర్వేషన్లు తొలగించి.. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ముస్లింలకు సంబంధం లేకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లినా రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో జంతర్ మంతర్ వద్ద నిరసన డ్రామాకు తెరలేపారని ఎద్దేవా చేశారు.

## మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు



పనిమనిషిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు విధిస్తూ బెంగళూరు ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం తీర్పు వెలువరించింది. అంతేకాకుండా రూ. 10 లక్షల జరిమానా విధించింది. బాధితురాలికి రూ. 7 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఈ అత్యాచారం కేసులో ఇటీవల విచారణ పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోష్ గజానన హెగ్డే, మాజీ ఎంపీని దోషిగా నిర్ధారించారు. నిన్న దోషిగా తేల్చిన సమయంలో, ఈరోజు శిక్ష ఖరారు చేయడానికి ముందు ప్రజ్వల్ రేవణ్ణ కన్నీటిపర్యంతమయ్యారు. న్యాయస్థానం వెలుపల ఆయన విలపించారు. కేఆర్ నగర్‌కు చెందిన ఓ మహిళ 2024 ఏప్రిల్ 28న హొళెనరసీపుర పోలీస్ స్టేషన్‌లో ప్రజ్వల్ రేవణ్ణ తనపై అత్యాచారం చేశాడంటూ ఫిర్యాదు చేయడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. గన్నిగడ ఫాంహౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. ఆ తరువాత ప్రజ్వల్‌పై మరికొన్ని అత్యాచార కేసులు కూడా నమోదయ్యాయి. ఈ కేసులో నిన్న ప్రజ్వల్‌ను దోషిగా తేల్చిన కోర్టు, నేడు శిక్షను ఖరారు చేసింది.

## కేటీఆర్ పరువు నష్టం కేసు.. మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్

హైదరాబాద్: మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని నాంపల్లి కోర్టు ఆదేశించింది. నటి సమంత విడాకుల వ్యవహారంలో కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వేసిన పరువు నష్టం దావా కేసులో కొండా సురేఖపై క్రిమినల్ కేసుకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కేటీఆర్ వాదనలతో ఏకీభవించిన నాంపల్లి కోర్టు.. ఈ నెల 21 లోపు క్రిమినల్ కేసు నమోదు చేసి నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కూడా కేటీఆర్‌పై కొండా సురేఖ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. కేటీఆర్ పిటిషన్‌ను పరిగణలోకి తీసుకున్న నాంపల్లి మనోరంజన్ కోర్టు.. త్వరలో సీసీ నెంబర్ కేటాయించనుంది. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను కోర్టు నేరంగా పరిగణించింది. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, సమంత విడాకుల వంటి అంశాలపై కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలు ప్రాథమికంగా నిరాధారమని కోర్టు భావించింది. కేటీఆర్ తరపున న్యాయవాది సిద్ధార్థ్ పోగుల వాదనలను వినిపించగా.. కోర్టు సమర్థించింది. సాక్ష్యుల వాంగ్మూలాలు, సమర్పించిన పత్రాలు, ఫిర్యాదును పరిశీలించిన కోర్టు.. సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయడానికి తగిన ఆధారాలు ఉన్నట్లు తేల్చింది. కొండా సురేఖ తరపు న్యాయవాది వాదనలను తోసిపుచ్చిన కోర్టు.. ఆయన లేవనెత్తిన పలు అంశాలను తిరస్కరించింది.

## కూడబలుక్కొని కుట్రలు

ఆర్డినెన్స్ తీసుకొచ్చాయని విమర్శించారు. పదేళ్లు బిఆర్ఎస్ మౌనంతోనే బనకచర్ల తెరపైకి వచ్చిందని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టా రు. సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లడంతోనే బనకచర్ల ఆగిందని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి, టిడిపి కుమ్మక్కై బనకచర్ల, పోలవరం పేరిట తెలంగాణ రాష్ట్రంపై చేస్తున్న కుట్రల సంగతి తేలుస్తామని హెచ్చరించారు. వృథాగా పోయే నీళ్లతో తాము బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ మంత్రి లోకేష్ అమాయకంగా మాట్లాడుతున్న మాటలను తెలంగాణ ప్రజలు నమ్మరని అన్నారు. ఎగువన ఉన్న తెలంగాణ రాష్ట్రంలో గోదావరి నదిపై ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతోనే కిందికి వృథాగా నీళ్లు పోతున్నాయని తెలిపారు. ఎగువన తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ పూర్తిచేసుకొని, మిగిలిన అన్ని రాష్ట్రాలకు వాటా పోయిన తర్వాతే బనకచర్ల విషయం మాట్లాడాలని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరిట అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పదేళ్లు మొద్దు నిద్రపోయి గోదావరి నదిపై ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతో బనకచర్ల జల వివాదం తెరపైకి వచ్చిందని ఆరోపించారు. బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేసిందని మండిపడ్డారు. బనకచర్ల కడతామని ఎపి ప్రభుత్వం అంటే, దాన్ని కట్టనివ్వమని బిఆర్ఎస్ ప్రచారం మొదలుపెట్టాలని, కానీ తెలంగాణ ప్రజల దృష్టిని మళ్లించాలని రాత్రిపూట కెటిఆర్, లోకేష్ మాట్లాడుకున్నారని వ్యాఖ్యానించారు. పోలవరం ప్రాజెక్టు కడితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాల్లోని రెండు లక్షల ఎకరాలు, లక్షలాదిమంది గిరిజనులు ముంపునకు గురవుతారని తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం సోనియాగాంధీకి విన్నపం చేస్తే చట్టం నుంచి ఆ ఏడు మండలాలను తీసివేసి గిరిజనులకు న్యాయం చేశారని వివరించారు. రాష్ట్ర విభజన తర్వాత బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కై ఏడు మండలాలు, రెండు లక్షల ఎకరాలకు సంబంధించి ఆర్డినెన్స్ తీసుకువచ్చారని వివరించారు. ఏడు మండలాలకు సంబంధించిన ఆర్డినెన్స్‌ను ప్రశ్నిస్తాం.. తెలంగాణ ప్రజలను గుండెలో పెట్టుకొని కాపాడుతాం.. అన్నారు. నీళ్ల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పాలనలో అటు గోదావరి కానీ, ఇటు కృష్ణా నదిపై ఒక్కటంటే ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని అన్నారు. కృష్ణా నదిపై నిర్మించిన జూరాల, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి ఎత్తిపోతల శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులన్నీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపట్టి పూర్తి చేశాయని అన్నారు. గోదావరి నదిపై ఎస్సారెస్పీ, శ్రీపాద ఎల్లంపల్లి, దేవాదుల ఎత్తిపోతల, ఇందిరా, రాజీవ్ సాగర్ ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వాలే ప్రారంభించాయని తెలిపారు. కృష్ణా నదిపై నిర్మించాల్సిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేయగా బిఆర్ఎస్ ఒక ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయిందని అన్నారు.

# ముమ్మరంగా సాగుతున్న తల్లి పాలవారోత్సవాలు






మిర్యాలగూడ,ఆగస్టు 2:-( వార్త మిర్రర్ ) మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్.మమత ఆధ్వర్యంలో బండమీది గూడెంసెక్టార్ కాల్వపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతను గురించి గర్భిణులకు బాలింతలకు అవగాహన కల్పించారు. బిడ్డకు మొదటి గంటలో ఇచ్చే ముర్రు పాలు బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకా అని పసుపు పచ్చని రంగులో వచ్చే ముర్రుపాలను తప్పకుండా బిడ్డకు తల్లి పాలు పడుతూనే తల్లి తన ఆరోగ్యం గురించి తీసుకోవాల్సిన పౌష్టికాహారం, క్యాల్షియం, ఐరన్ సప్లిమెంట్ గురించి సూపర్వైజర్ వి.హేమాదేవి వివరించారు. 8వ నెల నిండిన గర్భిణీల గృహ సందర్శనలు చేసి ప్రసవించిన గంటలోపు పుట్టిన బిడ్డకు తల్లికి వచ్చే ముర్రుపాలు తప్పకుండా పట్టించాలన్నారు 6 నెలలు నిండేదాకా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. 6 నెలలు నుంచి అనుబంధ పోషకాహారం ఇస్తూ పిల్లలకి రెండు సంవత్సరాలు నిండే దాకా తల్లి పాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎస్కె.అహ్మది బేగం ఐ.సైదమ్మ, అంగన్వాడి హెల్పర్ జముకు, ఆరోగ్యశాఖ హెల్త్ సూపర్వైజర్ ఫసియుద్ధిన్,ఆశాకార్యకర్త బి. సైదమ్మ, గర్భిణీలు, బాలింతలు ప్రీ స్కూల్ పిల్లల తల్లులు లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈదులగూడెం రెండో సెంటర్లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఇంటింటిని సందర్శించారు. జీరో నుంచి 6 సంవత్సరాల పిల్లలు మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలను ఇండ్లను సందర్శించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బొందు పార్వతి, హెల్పర్ జి.లక్ష్మి, తల్లులు రాధ పావని, శ్రీలత, లావణ్య పాల్గొన్నారు.

# ఈనెల 5న మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ

### -పేదలకు సన్నబియ్యంతో కడుపునిండా భోజనం: కె ఎల్ ఆర్



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 2 ... మహేశ్వరం నియోజకవర్గంలో కొత్త రేషన్ కార్డులను ఈనెల 5న ఉదయం 10 గంటలకు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి ఐటీశాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పంపిణీ చేస్తారని కాంగ్రెస్ నేత, నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. గత 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. పుట్టిన పిల్లల పేర్లు సైతం నమోదు చేసేందుకు గత గులాబీ ప్రభుత్వం వెనకాడిందన్నారు. ఆడపిల్లలు పుట్టినింటి నుంచి మెట్టినింటికి వెళ్లినా రేషన్ కార్డులు అప్ డేట్ చేయకపోవటం వల్ల ఉచిత బియ్యం అందక పేదలు ఇబ్బందులు పడ్డారని కిచ్చెన్న గుర్తు చేశారు. బాలాపూర్ మండలానికి 8వేల 547, కందుకూర్ 63, మహేశ్వరం మండలానికి 3 వేల 309 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి. ఆర్కేపురం, సరూర్ నగర్ డివిజన్లు మినహా దాదాపు 12 వేల కొత్త కార్డులు మంజూరు అయ్యాయి. అలాగే అత్తారింటికి వచ్చిన మహిళలు, పుట్టిన పిల్లల పేర్ల నమోదు, అప్ డేట్ అయిన రేషన్ కార్డుల మొత్తం బాలాపూర్ మండలంలో 1353, కందుకూర్ లో 114, మహేశ్వరం మండలంలో 297 మంది పాత రేషన్ కార్డులు ఉన్నాయి. మంత్రి శ్రీధర్ బాబు పంపిణీ చేసిన తర్వాత ఇందిరమ్మ కమిటీ సభ్యులు. రేషన్ కార్డుల లబ్దిదారుల ఇంటికి వెళ్లి అందజేయాలని కేఎల్ఆర్ సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్ సహా ఉచిత బస్సు ప్రయాణాన్ని వాడవాడానా ప్రజలకు అవగాహన కల్పించాలని కిచ్చెన్నగారు కోరారు. రేషన్ కార్డు లబ్ధిదారులందరినీ మంత్రి శ్రీధర్ బాబు సభకు తీసుకురావాలని ఇందిరమ్మ కమిటీలు, కాంగ్రెస్ నేతలకు సూచించారు.అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు రాకపోతే... అప్ డేట్ కాకున్నా... తమ దృష్టికి తీసుకురావాలన్నారు.కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ నిరంతర ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని తెలిపారు.

# బిసి ధర్నాకు బయలుదేరిన బడంగ్పేట్ భారతీయ జనతా పార్టీ నాయకులు

### బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 2 ... తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42% కేటాయిస్తూ చట్టం తీసుకురావడం జరిగింది, కానీ 42% బీసీలకు కేటాయించిన దానిలో 10% ముస్లింలకు కేటాయించడం జరిగింది దీనిని పూర్తిగా ఖండిస్తూ పూర్తిగా ఏదైతే కామారెడ్డి డిక్లరేషన్ లో మీరు చెప్పినట్టు ప్రకారం 42 శాతం బీసీలకు ఇచ్చేవరకు మా ఉద్యమం ఆగదు అనీ సందర్భంగా తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి కి భారత రాజ్యాంగం గురించి తెలియదు అని నేను అనుకోను, 42 బీసీ శాతం ఏ విధంగా కేటాయిస్తారో చెప్పాలి, భారత రాజ్యాంగం ప్రకారం 50% రిజర్వేషన్లు మించకూడదు అని తెలియదా, ఈ 42 శాతం అనేది బీసీలను మభ్య పెట్టడానికి తప్ప దీని వల్ల బీసీలకు జరిగే న్యాయం ఏమైనా ఉన్నదా అని అడుగుతున్నాం, నిజంగా మీకు బీసీల మీద ప్రేమ ఉంటే తెలంగాణ క్యాబినెట్లో బీసీ మంత్రులు ఎంతమంది ? అమలు గాని హామీలను ఇచ్చి గెలిచిన తర్వాత ప్రజలు నిలదీస్తున్నారు అని బిసి 42 శాతం రిజర్వేషన్ను ముందేసుకుని ఇది బీసీ నాయకులతో మీరు ఆడుతున్న ఆటలు కావా అని అడుగుతా ఉన్నాను, రోజు రోజుకు భారతీయ జనతా పార్టీకి ప్రజల ఆదరణను చూసి ఓర్వలేక భారతీయ జనతా పార్టీని బదిలాం చేసే కార్యక్రమమే తప్ప మీరు ఇంకా ఏమీ చేయలేరు ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు రాబోవు రోజుల్లో జరిగే స్థానిక ఎన్నికల్లో గాని మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గాని భారతీయ జెండా ఎగరవేయడం ఖాయం. నిజంగా కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి కి బీసీల మీద ప్రేమ ఉంటే 42 శాతం రిజర్వేషన్లలో ముస్లింల 10 %ను తీసేయాలని కోరుకుంటూ, బీసీలకు అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా తెలియజేస్తా ఉన్నాను.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ప్రధాన కార్యదర్శి దడిగ శంకర్ కోశాధికారి జనార్దన్ రెడ్డి , నరేష్ ,బీసీ నాయకులు కుమారస్వామి చారి , కాటి కుమార్ , జీవి కోటేష్ కందిగంటి సాయి , ఆర్ల శ్రీహరి ఆంజనేయులు , గణేష్ కురుమ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

### స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్
### విడుదల చేయకుండా విద్యార్థుల చదువులు ముందు పోయేది ఏట్లా?
### ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్



దేవరకొండ ఆగస్టు 02 వార్త మిర్రర్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర దేవరకొండకు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 8158కోట్ల పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా పేద మధ్య తరగతి విద్యార్థుల చదువులు ఏ విధంగా ముందుకు పోతాయో రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మద్యం శాఖామంత్రి ఉన్నా గానీ విద్యాశాఖ మంత్రి లేని కాంగ్రెస్ క్యాబినెట్ రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ రావాలని ఎన్నికల సందర్భంగా గోప్ప గోప్ప ప్రసంగాలు చేసిన ముఖ్యమంత్రి కి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల చదువు ఆగిపోవడానికి కంకణం కట్టుకొని గత బి ఆర్ ఎస్ మాదిరిగానే స్కాలర్షి ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే గత ప్రభుత్వానికి పట్టిన గట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ పేద మధ్యతరగతి విద్యార్థులు ముఖ్యమంత్రి క్యాబినెట్లో మినిస్టర్ పోస్ట్ అడగట్లేదని విద్యార్థులకు రావాల్సిన హక్కులు మాత్రం అడుగుతున్నారని అన్నారు. ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను అధ్యయనం చేయడం కోసం చేస్తున్న ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర అనంతరం ఎక్కువ సంఖ్యలో విద్యార్థులను కూడగట్టి పాలక ప్రభుత్వం పైన సమరశీల పోరాటాలు నిర్వహించి విద్యార్థుల హక్కులను సాధిస్తామని హెచ్చరించారు. విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వ పునాదులు కలుగుతాయని విద్యార్థులతో పెట్టుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ విధంగా ఉంటుందో గత చరిత్రలను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దని అన్నారు.రాష్ట్రంలో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ కోసం విద్యార్థులు పై చదువులకు పోవాలంటే ప్రయివేటు కళాశాలలో ఫీజులు కట్టాలంటు ఫీజులు కడితేనే సర్టిపికేట్లు ఇస్తామని పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచనలు చేసి బకాయిలో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ను కూడగట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పై సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్,బుడిగ వేంకటేష్, స్పందన,కోరే రమేష్,ముక్కు రవిందర్, రాకేష్ గణేష్,జగన్, నాయక్,వీరన్న,శివ,గంగా దర్, మణీత్, తదితరులు పాల్గొన్నారు...

# బీసీల ప్రయోజన కోసం పనిచేయని రాజకీయ పార్టీల నుంచి బీసీలు వైదొలగండి



### బ్లూ ఇండియా పార్టీ ప్రెసిడెంట్ బొంగు ప్రసాద్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : 50% రిజర్వేషన్ల సీలింగ్ సుప్రీంకోర్టు ఎత్తివేయకుండానే 10 శాతం. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు ,తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చకుండానే ఏ విధంగా అమలు చేయబడుతున్నాయి ? అదే విధానాన్ని బీసీల రిజర్వేషన్లకు ఎందుకు వర్తింప చేయలేకపోతున్నాయి ? అని బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు సంబంధించి 48 గంటల్లో బీసీ ప్రధాని హయాంలో ఉభయసభల్లో బిల్లు రూపం దాల్చి రాష్ట్రపతి చేత ఆమోదించ పడినప్పుడు, అదే విధానాన్ని ఈ చట్టసభలు ,ఈ బీసీ ప్రధాని బీసీలకు ఎందుకు బిల్లును చేయలేకపోతున్నాయి ? ఎందుకు రాజకీయ పార్టీలు బీసీల అభివృద్ధి పట్ల కక్షపూరిత ధోరణి అవలంబిస్తున్నాయి ? ఈ రాజకీయ పార్టీలు బీసీలకు అవసరమా ? మనం ఓట్లు వేసి గెలిపించిన పార్టీలే మన ప్రయోజనాలను కాలరాస్తున్నప్పుడు మనమెందుకు ఆ రాజకీయ పార్టీల్లో సభ్యులుగా కొనసాగాలి ? ఇకనైనా ఆలోచించండి క్విట్ దా నాన్ఓబిసి పొలిటికల్ పార్టీస్



# ఎరువులను ఈ పాస్ మిషన్ ద్వారా విక్రయించాలి

మిర్యాలగూడ ఆగస్టు 2:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం మరియు పట్టణంలోని ఎరువుల దుకాణాలను శనివారం వ్యవసాయ శాఖ j ఇన్చార్జి ఎడిఎ డి.సైదానాయక్ మండల తహసీల్దార్ ఎస్. సురేష్ కుమార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వాటిలో భాగంగా డీలర్లు స్టాక్ రిజిస్టర్ నోటీస్ బోర్డులు విధిగా నిర్వహించాలన్నారు. రైతుల నుంచి ఆధార్ కార్డు తీసుకొని ఎరువులను ఈ పాస్ మిషన్ ద్వారా విక్రయించాలని సూచించారు. యూరియాను ఎమ్మార్పీకి మించి ఎక్కువ ధరకు అమ్మినట్లయితే ఎరువుల యాక్ట్ ప్రకారం తగిన కఠిన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. మండలంలో యూరియా తగినంతగా ఉందన్నారు. రైతులు ఎవరూ కూడా యూరియా గురించి ఆందోళన చెంద వలసిన అవసరం లేదని సూచించారు



# పెద్దమ్మ ఆలయనికి మాజీ జడ్పీటీసీ,వైస్ ఎంపీపీ విరాళాలు

కల్వకుర్తి ఆగస్టు 2 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గ కడ్తాల్ మండల కేంద్రంలోని ముదిరాజుల కమ్యూనిటీ ఆరాధ్యదైవం అపర్ణ పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి ప్రజాప్రతినిధులు ఘనంగా విరాళాలు అందజేశారు. మాజీ ప్రజాప్రతినిధులైన మాజీ జెడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 1.5 లక్షలతో పై కప్పు నిర్మాణానికి మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ గారు 2.5 లక్షలు విరాళాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ నిర్మాణం భవ్యంగా సాగాలని, భక్తులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.తదితరులు చెక్కులను అందజేశారు. ఈ ఆలయం ముదిరాజుల సమాజ ఆధ్యాత్మిక శక్తి కేంద్రంగా నిలవాలని కోరారు. కడ్తాల్ దైవాభివృద్ధికి కూడా దోహదం చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం కమ్యూనిటీ పెద్దలు మాట్లాడుతూ పెద్దమ్మ అమ్మవారి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని, మాజీ ప్రజాప్రతినిధులు చూపిన సహకారం అందరికీ ఆదర్శమని, ఆలయ నిర్మాణానికి మరింత విరాళాలు సమకూరుస్తారని విశ్వసిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘము అధ్యక్షులు కేశని యాదయ్య ముదిరాజ్, బోల సత్యనారాయణ, బాలయ్య, బుచ్చయ్య, మిగడి జంగయ్య, రాఘవేందర్, హెచ్ఆర్ మహేష్, నర్సింహ, శేఖర్, కృష్ణ, రమేష్, లాయక్ అలీ, వెంకటేష్, సైదులు పాల్గొన్నారు



# ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడం మన బాధ్యత : సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తి ఆగస్టు 2 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం లింగసానిపల్లి గ్రామం పునర్నిర్మాణంలో ఉన్న శివాలయ,రామాలయాన్ని సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకి రెడ్డి దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ పాల్గొనిస్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది,ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూదేవాలయాలు పునర్నిర్మాణాలు మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించే విలువైన సంపద అని,వీటిని కాపాడుకోవడం మన బాధ్యత అని,సమాజంలో,ప్రజలలో భక్తి భావం,శాంతిని పెంచే గొప్ప మార్గాలని ,దేవాలయాల రక్షణ మన బాధ్యత అని తెలియజేస్తూ,లింగసానిపల్లి గ్రామం శివాలయ, రామాలయ దేవాలయ నిర్మాణం చాలా పెద్ద ఎత్తున గొప్పగా చేపట్టడం సంతోషకరమని తెలుపుతూ,తన వంతు సహకారంగా దేవాలయ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామస్తులు,దేవాలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దేవాలయాల అభివృద్ధికి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందిస్తున్నారని,మా దేవాలయాన్ని సందర్శించి,అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందిస్తున్నందుకు ఆనందంగా ఉందని,సుంకిరెడ్డి ఆంజనేయస్వామి ఆశీస్సులతో గొప్ప లక్ష్యాలను చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోదేవాలయ కమిటీ సభ్యులు సంగెం రాములు,శేఖర్ రెడ్డి,వినోద్ రెడ్డి,బృంగి కిరణ్ కుమార్,వెంకటేశ్వర్లు,నాగరాజు,సత్యం, శ్రీనివాసాచారి,మల్లయ్య, మనెమ్మ పాల్గొన్నారు.

# వర్తక సంఘం నూతన కమిటీ ఎన్నిక





సంస్థాన్ నారాయణపురం ఆగస్టు02 ( వార్త మిర్రర్) నారాయణపురం మండల కేంద్రంలో వర్తక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వంగరి రఘు, ప్రధాన కార్యదర్శి పాలకుర్ల యాదయ్య, ఉపాధ్యక్షులుగా శికిలమెట్ల వెంకటేశం, కోశాధికారిగా ఇడుకుల్ల సురక్షితం, సహాయ కార్యదర్శిగా తెలంగాణ బిక్షం, కార్యవర్గ సభ్యులుగా రసాల యాదయ్య, ఇడుకుల్ల ప్రేమ్ చందర్, ఉప్పల వెంకటేష్, చిలువేరు శంకర్, చిలువేరు రమేష్, గౌరవ అధ్యక్షులుగా మురారిశెట్టి వెంకటయ్య, గౌరవ సలహాదారులుగా మొగుదాల సత్తయ్య, చిలువేరు అంజయ్య, చిలువేరు బిక్షం (లారీ) ఎన్నికయ్యారు.

## యువజన కాంగ్రెస్ తెలంగాణ
## రాష్ట్ర కార్యదర్శిగా కొర్ర గౌతమి- రాంసింగ్ నాయక్



దేవరకొండ ఆగస్టు 02 వార్త మిర్రర్ :::యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా దేవరకొండ మండలం మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి- రాంసింగ్ నాయక్ ఎన్నికైనారు ఈమేరకు శుక్రవారం యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ సూచన మేరకు రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి. రాష్ట్ర ఇంచార్జ్ ఖాలీద్ అహ్మద్ లు ఒక ప్రకటన విడుదల చేశారు.కాగా యువజన కాంగ్రెస్ నిర్వహించిన ఇందిరా ఫెలోశక్తి అభియాన్ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించినందుకు. నియామకం చేసినట్టు తెలిపారు. కాగా మొన్నటి వరకు గౌతమి మైనంపల్లి ఎంపీటీసీగా కొనసాగుతూ దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో మైనంపల్లి లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. గౌతమి భర్త రాంసింగ్ నాయక్ ఎమ్మెల్యే బాలునాయక్ కు ప్రధాన అనుచరీడుగాఉన్నారు తన ఎన్నికకు సహకరించిన యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ కు ఇంచార్జ్ కృష్ణ అలువరు కు శక్తి అభియాన్ ఇంచార్జ్ మనీష్ శర్మకు రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ కు ఇంఛార్జి ఖాలీద్ కు దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ కు శక్తి అభియాన్ రాష్ట్ర ఇంఛార్జి సౌజన్యకు శివాలాల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా



డిండి (గుండ్లపల్లి) ఆగస్టు 02 వార్త మిర్రర్ :రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నిజాం నగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే నిజాం నగర్ గ్రామ ప్రజల రుణం తీర్చుకునేందుకు నిజాం నగర్ గ్రామ పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని నిజాం నగర్ గ్రామ వాసి, యువజన కాంగ్రెస్ పార్టీ డిండి (గుండ్లపల్లి) మండల కార్యదర్శి వింజమూరి సత్యనారాయణ అన్నారు.శనివారం సత్యనారాయణ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నూతన గ్రామ పంచాయతీ గా ఏర్పడిన నిజాం నగర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా పాలనలో నిజాం నగర్ గ్రామ పంచాయతీనీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని సత్యనారాయణ నిజాం నగర్ గ్రామ పంచాయతీ ప్రజలకు తెలిపారు.

### జనాభా దామాషా ప్రకారం వైశ్యులకు రిజర్వేషన్ లు కల్పించాలి
### ::: వైశ్య రాజకీయ రణభేరి సభను విజయవంతం చేయండి



దేవరకొండ ఆగస్టు 02 వార్త మిర్రర్ ::జనాభా దామాషా ప్రకారం పార్లమెంట్, అసెంబ్లీ, ఎమ్మెల్సీ,స్థానిక సంస్థల ఎన్నికలు నామినేటెడ్ పోస్టుల్లో వైశ్యులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వాసవి క్లబ్ రీజన్ సెక్రటరీ నీలా సంజీవ్ కుమార్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. జనాభా దమాశ ప్రకారం 15 శాతం ఉన్న ఓబీసీల్లో అత్యధికంగా ఐదు శాతం ఆర్యవైశ్యులే ఉన్నారని తెలిపారు. ఆర్యవైశ్యుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం,వివిధ పార్టీలకు తెలుసేవిదంగా వైశ్య వికాస వేదిక వ్యవస్థాపకులు కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులోని నాంపల్లి ఎగ్జిబిషన్ స్టేడియంలో జరుగు వైశ్య రణభేరి సభకు వైశ్యులు తమ సత్తా చాటే విధంగా పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు..



## అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం “తిల్లై నాట్యాలాయ “ గురువు కనిమొళి బాలగణేశం శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, అలరిపు, బొమ్మ బొమ్మ త, గణేశా కౌతం, మురుగన్ కౌతం, జతిస్వరం, కీర్తన, జగజనని, భో శంభో, తిల్లాన అంశాలను కళాకారులూ మహాశ్వేత, కిరుపహరి, సిరిచందన, అక్షయ, శ్రీవల్లి, లాసియా, దీక్షిత, గీతికా, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. కూచిపూడి గురువులు శ్రీమతి రమణిసిద్ధి మరియు శ్రీమతి మంథా మాధవి శర్మ గారు విచ్చేసి కళాకారులను అభినందించారు.



## పీఏసి చైర్మెన్ గాంధీని కలిసిన ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :శేరిలింగంపల్లి మండల గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అసోసియేషన్ కు ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులను ఆరెకపూడి గాంధీ శాలువా లతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ పాఠశాలలకు ట్రేడ్ లైసెన్స్ సహా ఇతర ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై సుదీర్ఘంగా గాంధీ తో చర్చించారు. సందర్భంగా గాంధీ మాట్లాడుతూ స్నేహపూర్వకంగా స్పందించి, నూతనంగా నియమితమైన అసోసియేషన్ కార్యవర్గానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు , అభినందనలు తెలియచేస్తున్నాననీ అన్నారు. నా దృష్టికి వచ్చిన మీ ప్రతి సమస్య పరిష్కారానికి నావంతు శాయశక్తులా కృషి చేస్తానని, మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు, నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షుడు ఏ.ఆర్. పవన్ కుమార్, కార్యదర్శి పి. త్రిమూర్తులు, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు. వీరితో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి అసోసియేషన్ నాయకులు పి. అనిల్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, గాయం భీష్మా రెడ్డి, బరుసు వెంకటేశ్వరరావు, బండా నరేంద్రబాబు, ఎన్.ఎస్. రావు, కే.శ్రీనివాసరావు శ్రీనివాస్ శంకర్, డి. విజయ్ కుమార్ , ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి మాత ఆలయంలో లక్ష గాజుల అర్చన.




కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఆగష్టు 2.జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా లక్ష గాజుల అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం లక్ష గాజుల అర్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని, అందులో భాగంగానే శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి, అనంతరం లక్ష గాజుల అర్చన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం. లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దల ఉవాచ తిథిలతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమే. అందుకే దీన్ని అత్యంత శుభప్రదమ్తైన మాసంగా భావిస్తారు.ఈ శ్రావణమాసంలో శివకేశవులను నిష్టతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని ఆయన అన్నారు.శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదే.ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకం.ఈ శ్రావణమాసంలోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు పూజలు ఆచరిస్తారు.అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారని కటుకం గణేష్ వివరించారు.అంతేకాకుండా శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన పవిత్రమైన మాసం.ఎందుకంటే మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయి. అందుకే ఈ నెలను వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారని కటుకం గణేష్ పేర్కొన్నారు.ఆలయానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కటుకం గణేష్,ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, సభ్యులు గాజుల రమేష్, కరెంటు విజయ్, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ముల్క గంగాధర్ ఆలయ అర్చకులు శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ బకాయిలను విడుదల చేయాలి.**

**విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర ప్రభుత్వం పైన పోరాటానికి సిద్ధం**





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 02 : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మాతృ శ్రీ డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ బాయ్స్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఆ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో గర్ల్స్ అండ్ బాయ్స్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్ష కార్యదర్శులుగా నూనె మానస,పోలోజు రేణుక, సురివి అరవింద్,బండారి సందీప్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమై సమస్యలు పట్టించుకోలేకపోవడం సిగ్గుచేటు కరమని అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి ప్రతి శాఖ మంత్రిని నియమిచ్చిన ప్రభుత్వం విద్యాశాఖకు మంత్రి లేక పోవడాన్ని ఏ విధంగా చూడవచ్చు స్వయంగా ముఖ్యమంత్రి వద్దనే విద్యాశాఖ ఉంచుకొని విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా కేవలం వారి యొక్క సొంత ప్రయోజనాలకు మాత్రమే పరిమితం అవుతూ ఉన్నారు. ఇప్పటికీ విద్యాశాఖ పైన ఉన్నతాధికారులతో సమీక్ష చేయలేని పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉందని వారు అన్నారు, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ని రాష్ట్రప్రభుత్వం విడుదల చేయని ఎడల మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థులను సమీకరించి హైవేని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు ఇరిగి వరుణ్, తేజ్,మండల కమిటీ సభ్యులు మల్లేష్, వేణు, మచ్చేందర్,సాయి, నవీన్, పాల్గొన్నారు..

## కిష్టంపేట లో సీసీ రోడ్డు కు భూమిపూజ



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 2

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట్ లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సహకారం తో 5లక్షల రూపాయల నిధులతోని సీసీ రోడ్డు కు భూమిపూజా చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు జోగినిపెల్లి తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ లు జనా స్వరూప గోపి, సిరిపురపు భారతి సత్తయ్య, మాజీ ఎంపీటీసీ సారిక గంగాధర్, కార్యదర్శి పెండెం వేణు, నాయకులు అంజగౌడ్, హైమద్, నారాయణ, లింగం, గంగారాం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం గౌరవ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ ప్రతినిధి ఆగష్టు 2 : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య జన్మదిన వేడుకలు ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈజిఎస్ సిబ్బంది సమక్షంలో కార్యాలయంలో కేక్ కోసి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ మాట్లాడుతూ ఉపాధి హామీ సిబ్బంది ఐక్యంగా తమ తోటి ఉద్యోగికి జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. లింగయ్య మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకుంటూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఉపాధి కల్పించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం లలిత కుమారి, ఈసీ మధు, టిఏలు రాజమల్లు, కుమార్, సిఓ సాగర్, మాజీ సర్పంచ్ కొమురయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామచందర్, కాంగ్రెస్ నాయకులు గోదారి రాజేష్, నీలం ఆనంద్ లు పాల్గొన్నారు.




## గల్ఫ్ ఏజెంట్ మోసం పై బాధితుల ఆందోళన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 2 : తమను గల్ఫ్ కు పంపిస్తానని చెప్పి డబ్బులు తీసుకొని నకిలీ వీసా టికెట్లు ఇచ్చాడని ఆరోపిస్తూ గల్ఫ్ బాధితులు శనివారం జగిత్యాల విజయపురిలోని గల్ఫ్ ఏజెంట్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. నిజామాబాద్ జిల్లా ఎడిపల్లికి చెందిన ఐదుగురు వ్యక్తులు ఒక్కొక్కరి నుండి 2 లక్షల చొప్పున 10 లక్షలు వసూలు చేసి గల్ఫ్ కు పంపకుండా ఏజెంట్ చేతులెత్తేసాడని బాధితులు ఆరోపించారు. తమకు నకిలీ వీసా టికెట్లు అంటగట్టాడని తమ డబ్బులు తమకు ఇవ్వాలని అడిగితే తమపైనే దాడికి పాల్పడుతున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న ఊరిలో ఉపాధి లేక గల్ఫ్ వెళ్లి కుటుంబాన్ని పోషించుకుందామని భావించి అప్పు సప్పు చేసి గల్ఫ్ ఎజెంట్ చేతిలో డబ్బులు పెడితే తమను మోసగించాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమ డబ్బులు తమకు ఇవ్వకుంటే ఆత్మహత్యే శరణ్యమన్నారు. తమ డబ్బులు తమకు ఇప్పించి న్యాయం చేయాలని ఎస్పీని కోరారు. బాధితుల గోడు విన్న ఎస్పీ అశోక్ కుమార్ టౌన్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయాలని తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్పీ సూచన మేరకు బాధితులు టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతి


వార్త మిర్రర్,మల్కాజిగిరి:

మౌలాలి డివిజన్ మోడల్ సుధా నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కాలనీవాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ, మోడల్ సుధా నగర్ కాలనీలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా అందజేయాలని, డ్రైనేజీ, కాలనీ బోర్వెల్ రిపేరింగ్, చిన్నపాటి వర్షానికి వరద నీరు ఇళ్లలోకి వస్తున్నాయని బాక్స్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని వినతి పత్రాలు అందజేసి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, నరేష్, నవాబ్, కాశీనాథ్, కాలనీవాసులు సత్యనారాయణ, మల్లారెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ జర్నలిస్ట్ కీ,శే కర్నే రవికుమార్ 30 వ వర్ధంతిలో ఘన నివాళులు

**కుటుంబ సభ్యులతో హాజరై స్మారక స్తూపం వద్ద ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కీ,శే కర్నె రవికుమార్ 30వ వర్ధంతి సందర్భంగా కర్నే రవికుమార్ స్మారకం వద్ద వారి సోదరులు మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, కర్నే భాస్కర్ కుటుంబ సభ్యులతో స్మారక స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నారాయణపూర్ మాజీ సర్పంచ్, మాజీ యాదాద్రి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికిలమెట్ల శ్రీహరి బిఆర్ఎస్ అధికార ప్రతినిధి కర్నే అరవింద్, కె ఆర్ సి ఫౌండేషన్ అధినేత కర్నే రవిచరణ్, కర్నే రాహుల్, రాచకొండ రవీంద్ర చారి, కొండ గిరి గౌడ్, పాశం కృష్ణ, వడ్డేపల్లి రాములు, తెలంగాణ బిక్షం, చిలువేరు సైదులు, రిపోర్టర్ చిలువేరు వీరేశం, గుండమల్ల సతీష్, బాకారం నాగరాజు, బొమ్మ గోని రమేష్, శ్రీరాములు నరసింహ, ఎల్ఐసి నరసింహ, కేశెట్టి దశరథ, కొండూరి ముత్యాలు, ఉప్పు కృష్ణ, వేరే రమేష్, చిలువేరు బిక్షం, ఉప్పల రాజయ్య, అభిమానులు,స్నేహితులు పాల్గొన్నారు.



## అథ్లెటిక్స్ లో రాష్ట్రస్థాయికి ఎంపికయిన గీతావిద్యాలయం విద్యార్థిని విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 2 : జగిత్యాల జిల్లా డిస్టిక్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్పల్లి మినీ స్టేడియంలో నిర్వహించిన అండర్ 8, 12, 14 విభాగంలో పాల్గొన్న జగిత్యాల జిల్లాలోని గీతా విద్యాలయం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని అండర్ 8 విభాగంలో ఎస్ .జ్ఞానవి 60 మీటర్లలో మొదటి స్థానం సాధించడం జరిగింది. అలాగే అండర్ 12 విభాగంలో ఎం.రాహుల్ కిడ్స్ జావలిన్ లో మొదటి స్థానం సాధించడం జరిగింది. మరియు అండర్ 14 విభాగంలో బి .త్రిశాంత్ కిడ్స్ జావలిన్ లో మొదటి స్థానం సాధించడం జరిగింది. ఈ సందర్బంగా జగిత్యాల జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి మాట్లాడుతూ జనగాం జిల్లాలోని రాష్ట్రస్థాయి పోటీలు ఏడవ తారీఖు నాడు నిర్వహించబడుతాయని మాట్లాడడం జరిగింది. తర్వాత గీతావిద్యాలయం కు చెందిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా శివకుమార్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆగస్టు ఏడవ తేదీన జనగాం జిల్లాలోని రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు మాతాజీలకు, ఆచార్యులకు మంచి పేరు తీసుకురావాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజ్ కుమార్, దేవయ్య, విజయ్ కుమార్, నరేష్ (ఆచార్యులు) సౌజన్య, రజిత (మాతాజీలు) విద్యార్థిని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విజ్డం హై స్కూల్ విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 2 : జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మెట్ పెల్లి మినీ స్టేడియం లో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో రాయికల్ లోని విజ్డం హై స్కూల్ విద్యార్థులు చిదుమల్ల శాన్విక అండర్ 12 గర్ల్స్ లాంగ్ జంప్ విభాగం లో ప్రథమ స్థానం, 60 మీ పరుగు లో ద్వితీయ స్థానం, గణపతి కళ్యాణ్ కృష్ణ అండర్ 12 బాయ్స్ లాంగ్ జంప్ లో ద్వితీయ స్థానం సాధించి జనగాం లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని, జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులను విజ్డం హై స్కూల్ కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు రవిష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు.

## త్వరలోనే పతంజలి ఆయుర్వేద ఆస్పత్రిలో చికిత్స ప్రారంభం! ఎయిమ్స్, టాటా క్యాన్సర్ సహకారంతో..

పతంజలి విశ్వవిద్యాలయం, పతంజలి పరిశోధనా సంస్థ, న్యూఢిల్లీ సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఆయుర్వేదం, ఆధునిక వైద్యాల సమన్వయాన్ని లక్ష్యంగా చేసుకుని గ్రాండ్ అనమయ అంతర్జాతీయ సమావేశం నిర్వహించాయి. 300 మందికి పైగా నిపుణులు పాల్గొని, ఆధారాల ఆధారిత వైద్యం, సమగ్ర వైద్యంపై చర్చించారు.పతంజలి విశ్వవిద్యాలయం, పతంజలి పరిశోధనా సంస్థ, న్యూఢిల్లీలోని సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల గ్రాండ్ అనమయ అంతర్జాతీయ సమావేశం నిర్వహించాయి. ఆయుర్వేదం, ఆధునిక వైద్యం ఏకీకరణ, సమన్వయం లక్ష్యంతో ప్రపంచ వేదికను అందించడానికి ఈ సమావేశం నిర్వహించారు. 16 రాష్ట్రాలకు చెందిన సుమారు 200 విద్యా సంస్థల నుండి 300 మందికి పైగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్లో ఈ సమావేశంలో పాల్గొన్నారు. దేశంలోని వివిధ ఉన్నత వైద్య, విద్యా సంస్థల నుండి వైద్య నిపుణులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు, ఆరోగ్య సాంకేతిక నిపుణులు ఈ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఛాన్సలర్ పూజ్య స్వామి రామ్‌దేవ్ మహారాజ్ పెద్ద ప్రకటన చేశారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, త్వరలో పతంజలి ఆయుర్వేద ఆసుపత్రిలో %ూ××మీూ%, టాటా క్యాన్సర్ హాస్పిటల్, సర్ గంగా రామ్ హాస్పిటల్ సహకారంతో ఆధునిక పద్ధతులను ఉపయోగించి ప్రపంచ స్థాయి చికిత్సను తక్కువ ఖర్చుతో అందించనున్నట్లు ఆయన అన్నారు. ప్రారంభ సెషన్‌లో యోగా రిషి స్వామి రామ్‌దేవ్, పతంజలి విశ్వవిద్యాలయం, ఆయుర్వేద శిరోమణి ఆచార్య బాల్‌కృష్ణ వైస్ ఛాన్సలర్ ఆయుర్వేద అవతారన్, ఇంటిగ్రేటెడ్ పతి, సదస్సు, సారాంశ బుక్‌లెట్‌తో సహా అతిథులు మూడు ముఖ్యమైన పుస్తకాలను కూడా విడుదల చేశారు.ఈ సందర్భంగా విద్య, పరిశోధనలను ప్రోత్సహించడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రోపర్, పతంజలి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య బాల్‌కృష్ణ నుండి డాక్టర్ శ్రేయ, డాక్టర్ రాధిక, డాక్టర్ ముఖేష్ మధ్య పరస్పర అవగాహన ఒప్పందం కుదిరింది. ఆధారాల ఆధారిత వైద్యంతో పాటు ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, వైద్య శాస్త్రం డబ్బు సంపాదించడానికి కాదు, ప్రజా సంక్షేమం కోసం ఉండాలని స్వామి రామ్‌దేవ్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన 9 వైద్య విధానాల గురించి ఆచార్య బాలకృష్ణ మాట్లాడుతూ, ఆయుర్వేదం దాని సామర్థ్యాలకు ప్రసిద్ధి చెందిందని, ఇతర వ్యవస్థలు వాటి నిర్దిష్ట ప్రదేశాలు లేదా సంప్రదాయాలకు ప్రసిద్ధి చెందాయని అన్నారు. మహర్షి చరక్, ఆచార్య సుశ్రుత కాలం గురించి శాస్త్రీయ ఆధారాలు, భౌగోళిక, పర్యావరణ ఆధారాలను కూడా ఆయన వివరంగా వివరించారు. పతంజలి ఆయుర్వేద ఆసుపత్రిలో ఆధునిక వైద్య వ్యవస్థ ద్వారా తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి చికిత్స అందించబడుతుందని, వైద్యం పేరుతో కుట్ర, దోపిడీని అంతం చేయడానికి కృషి జరుగుతుందని ఆయన అన్నారు.సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాస్ బరే?డి, డాక్టర్ విపిన్ కుమార్ జనరల్ సెక్రటరీ ఇంటిగ్రేటెడ్ ఆయుష్ కౌన్సిల్, డాక్టర్ సునీల్ అహుజా, పద్మశ్రీ డాక్టర్ బిఎన్ గంగాధర్ నేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్, డాక్టర్ విశాల్ మాగో ప్రొఫెసర్, బర్న్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి ఎయిమ్స్ రిషికేశ్ కూడా ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. ఆయుష్ కార్యక్రమం, మొదటి సెషన్ నేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ బిఎన్ గంగాధర్, ఆయుష్ మంత్రిత్వ శాఖ ఒడిశా ప్రభుత్వ సాధికార కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ డి గోపాల్ సి నందా అధ్యక్షతన ప్రారంభమైంది.ఇందులో పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లోని గురు రవిదాస్ ఆయుర్వేద విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వైద్య రాకేష్ శర్మ, ఎయిమ్స్ రిషికేశ్‌లోని ఇఎన్‌టి విభాగం ప్రొఫెసర్, విభాగాధిపతి డాక్టర్ మను మల్హోత్రా, కోల్‌కతాలోని జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ ప్రొఫెసర్ పులక్ ముఖర్జీ తమ పరిశోధనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం రెండవ సెషన్‌లో, ఎయిమ్స్ రిషికేశ్‌లోని జెరోంటాలజీ విభాగం ప్రొఫెసర్, విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ మీనాక్షి ధర్, పతంజలి ఆయుర్వేద మహావిద్యాలయ ఫిజియోథెరపీ విభాగం పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్య డీన్ డిసిబి ధన్‌రాజ్ అనే ఇద్దరు వక్తలు మూడు వ్యాధుల నిర్ధారణపై తమ పరిశోధనలను ప్రదర్శించారు, అవి సిఓపిడి. దీని తరువాత, జైపూర్‌లోని డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద ప్రొఫెసర్ పి.హేమంత కుమార్, పతంజలి ఆయుర్వేద మహావిద్యాలయ సర్జరీ విభాగం ప్రొఫెసర్ సచిన్ గుప్తా ఫిస్టులా నిర్ధారణపై తమ పరిశోధనలను ప్రదర్శించారు.

## శాస్త్రవేత్తల అపురూప సృష్టి.. మునగాకుతో ఆవుకు సూపర్ ఫుడ్.. కిలో రూ. 2 కే దాణా



మునగాకు మనుషులకు సంజీవని అని అంటారు. ఎందుకంటే 300 లకు పైగా వ్యాధులను నయం చేసే శక్తి ఈ మునగాకులో ఉందని పరిశోధనలలో తేలింది. అయితే ఇప్పుడు ఈ మునగాకుతో చేసే ఆహారం ఆవులకు కూడా సూపర్ అని చెబుతున్నారు శాస్త్రవేత్తలు. ఝాన్సీ గ్రాస్‌ల్యాండ్, ఫాడర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు మునగ ఆకులతో ఒక ఫార్ములాను తయారు చేశారు. దీనిని ఆవులకు తినిపించినప్పుడు అద్భుతమైన ఫలితం వచ్చింది. శాస్త్రవేత్తల అపురూప సృష్టి.. మునగాకుతో ఆవుకు సూపర్ ఫుడ్.. కిలో రూ. 2 కే దాణాఉత్తరప్రదేశ్ లోని ఝాన్సీ గ్రాస్‌ల్యాండ్, ఫాడర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు పశువులను ఆరోగ్యంగా ఉంచి.. పాల ఉత్పత్తిని అద్భుతంగా పెంచే దేశీ ఫార్ములాను అభివృద్ధి చేశారు. ఈ ఫార్ములా ప్రత్యేకత ఏమిటంటే ఖరీదైన సప్లిమెంట్ ఆధారంగా తయారు చేసింది కాదు. భారతీయులు అద్భుతమైన ఔషధగుణాలు ఉన్న మొక్క మునగ అని భావిస్తారో దానిని నుంచి తయారు చేశారు. మునగాకు ఆకులను, కాండాలను కత్తిరించి ఎండబెట్టి.. ఆ పొడి నుంచి ఆవులకు ఆహారాన్ని తయారు చేసినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు.మునగాకుతో చేసిన పొడిని పశువులు తినే ఆహారంలో చేర్చినప్పుడు ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి. పాల ఉత్పత్తి 20 నుంచి 25 శాతం పెరిగింది. అలాగే ఆవుల శరీరంలో ప్రోటీన్, జింక్, ఫైబర్ పరిమాణంలో గణనీయమైన పెరుగుదల కనిపించిందని చెప్పారు. ఈ స్వదేశీ ఫార్ముల అతిపెద్ద లక్షణం దీని ధర. మన దేశంలో సాధారణంగా పశువుల దాణా కిలోకు 10 నుంచి 15 రూపాయలు ఖర్చవుతుంది. అయితే ఇప్పుడు ఈ మునగ ఆకుతో పశువులకు దాణా కిలోకు కేవలం 2 రూపాయల ఖర్చుతోనే తయారు చేయవచ్చు. ఇలా ఖర్చు తక్కువ కావడం వలన పాల ఉత్పత్తిదారులకు లాభదాయకంగా ఉండటమే కాదు..ఆర్థికంగా కూడా చాలా ప్రయోజనకంరంగా ఉంటుంది.అన్ని సీజన్లకు అనువైన రెడీమేడ్ ఫీడ్మునగాకుని ఇప్పటివరకు ఆకు కూరలు లేదా ఔషధంగా మాత్రమే భావించేవారు. అయితే ఇక నుంచి ఇది పశు గ్రాసానికి సూపర్‌ఫుడ్‌గా మారింది. శాస్త్రవేత్తల ప్రకారం దీని ఆకులలో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి, అరటిపండ్ల కంటే ఎక్కువ పొటాషియం, పాలు, గుడ్ల కంటే ఎక్కువ మొత్తంలో ప్రోటీన్ ఉన్నాయి. ఈ మునగాకులో దాదాపు 21.53 శాతం ముడి ప్రోటీన్, 24.07 శాతం యాసిడ్ డిటర్జెంట్ ఫైబర్ మరియు 17.55 శాతం న్యూట్రల్ డిటర్జెంట్ ఫైబర్ ఉన్నాయి. దీనికి ఉన్న మరొక గొప్ప గుణం ఏమిటంటే.. ఈ మునగ చెట్టు కరువు పరిస్థితులలో కూడా సులభంగా పెరుగుతుంది. తక్కువ నీరు ఉన్న భూమిలో కూడా ఈ మొక్కను పెంచవచ్చు.కోసిన వెంటనే ఆకులు పెరగడం మొదలు మునగ చెట్లను 50-50 లేదా 30-30 సెం.మీ దూరంలో నాటితే.. తక్కువ సమయంలోనే సమృద్ధిగా ఆకులు దిగుబడి వస్తుందని, ఎండిన తర్వాత ఆ ఆకులను ఆహారంగా మార్చవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. బుందేల్‌ఖండ్ ఆర్థిక వ్యవస్థలో పాల ఆధారిత మార్పు తీసుకురావడానికి ఈ ఆవిష్కరణను ఆచరణలో పెట్టమని ఇప్పుడు శాస్త్రవేత్తలు పశువుల పెంపకందారులను ప్రోత్సహిస్తున్నారు. ఝాన్సీ నుంచి ప్రారంభమైన ఈ ప్రయోగం ఇప్పుడు మొత్తం దేశానికి కొత్త ఆశాకిరణంగా ఉద్భవిస్తోంది.

## ఎయిర్‌టెల్ అద్భుతమైన ప్లాన్.. 1 రూపాయి ఎక్కువ.. 14% డేటా అదనపు బెనిఫిట్!




ఈ ప్లాన్ చెల్లుబాటు 28 రోజులు. అలాగే ఇది అపరిమిత వాయిస్ కాలింగ్, హై-స్పీడ్ డేటా, ఉచిత నేషనల్ రోమింగ్ (జమ్మూ, కాశ్మీర్ మినహా) అందిస్తుంది. వినియోగదారులు ప్రతిరోజూ 2.5%+దీ% డేటా, 100 %ూమీ%లను ఉచితంగా పొందుతారు. అలాగే ఈ ప్లాన్‌లో 28 రోజుల పాటు ..తన కోట్లాది మంది కస్టమర్లను దృష్టిలో ఉంచుకుని ఎయిర్‌టెల్ కొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఇది చాలా పొదుపుగా ఉంటుంది. అదనపు డేటా గొప్ప ప్రయోజనాలను అందిస్తుంది. ఈ కొత్త ప్లాన్ గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే ఇది పాత రూ.398 రీఛార్జ్ కంటే రూ.1 మాత్రమే ఎక్కువ. కానీ ప్రతిగా వినియోగదారులు పూర్తి 14%+దీ% అదనపు డేటాను పొందుతున్నారు. ఈ కొత్త రూ.399 ప్లాన్ దేశవ్యాప్తంగా అన్ని సర్కిల్‌లలో అందుబాటులో ఉంది. అలాగే దీని ద్వారా ఎయిర్‌టెల్ ఇతర టెలికాం కంపెనీలకు ప్రత్యక్ష సవాలును ఇస్తోంది.ఈ పథకం ప్రయోజనాలు:ఈ ప్లాన్ చెల్లుబాటు 28 రోజులు. అలాగే ఇది అపరిమిత వాయిస్ కాలింగ్, హై-స్పీడ్ డేటా, ఉచిత నేషనల్ రోమింగ్ (జమ్మూ, కాశ్మీర్ మినహా) అందిస్తుంది. వినియోగదారులు ప్రతిరోజూ 2.5GB డేటా, 100 %ూమీ%లను ఉచితంగా పొందుతారు. అలాగే ఈ ప్లాన్‌లో 28 రోజుల పాటు JioHotstar ఉచిత సభ్యత్వం కూడా ఉంది. ఇది %ుు% కంటెంట్ ప్రియులకు కూడా ప్రయోజనం చేకూరుస్తుంది.ఈ బైక్‌లో ఒక్కసారి పెట్రోల్ నింపితే 650 కి.మీ..రూ.3 వేలతోనే బైక్పాత ప్లాన్‌లో ప్రయోజనాలు ఏమిటి?పాత రూ.398 ప్లాన్‌లో ప్రతిరోజూ 2%+దీ% డేటాను, దాదాపు అన్ని ఇతర సౌకర్యాలను అందించేది. కానీ ఇప్పుడు కేవలం రూ.1 ఖర్చు చేయడం ద్వారా, కొత్త ప్లాన్‌లో ప్రతిరోజూ 512%వీదీ% ఎక్కువ డేటా అందుబాటులో ఉంది. దీని వలన నెలలో మొత్తం 14GB అదనపు డేటా లభిస్తుంది. అది కూడా కేవలం రూ.1కే.తాజా నివేదిక ప్రకారం, ఎయిర్‌టెల్ తన నెట్‌వర్క్‌ను నిరంతరం విస్తరిస్తోంది. పెద్ద సంఖ్యలో కొత్త వినియోగదారులను జోడిస్తోంది. కంపెనీ సబ్‌స్క్రైబర్ బేస్ ఇప్పుడు 36 కోట్లకు పైగా పెరిగింది. మరోవైపు వోడాఫోన్ ఐడియా (Vi), బీఎస్ఎన్ఎల్ ఈ రేసులో నష్టాలను చవిచూశాయి. మే నెలలో, రెండు కంపెనీలు కలిసి రెండు లక్షలకు పైగా కస్టమర్లను కోల్పోయాయి. ఇందులో దాదాపు 1.35 లక్షల మంది బీఎస్ఎన్ఎల్ నుండి, 2.74 లక్షల మంది ౦ండి దూరమయ్యారు.ఇది కూడా చదవండి: మళ్లీ లక్ష దాటనున్న బంగారం ధర.. హైదరాబాద్‌లో తులం ధర ఎంతంటే..జియో 28 రోజుల ప్లాన్:జియో ఈ రూ.223 ప్లాన్‌లో వినియోగదారులు 28 రోజుల పాటు అపరిమిత కాలింగ్ సౌకర్యం, రోజుకు ఇంటర్నెట్ డేటాను పొందుతారు. దీని ప్రకారం, ఈ ప్లాన్ ద్వారా వినియోగదారులు రోజుకు డేటా ప్రయోజనాన్ని పొందుతారు. ఇది మాత్రమే కాకుండా, జియో కంపెనీ ఈ ప్లాన్ తో వినియోగదారులకు అనేక ఇతర ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఈ ప్లాన్‌తో వినియోగదారులు జియో సినిమాకి ఉచిత యాక్సెస్, జియో టీవీ, జియో క్లౌడ్ కు ఉచిత సబ్స్క్రిప్షన్ కూడా పొందుతారు.అయితే, జియో ఈ ప్రీపెయిడ్ ప్లాన్ పరిమిత వినియోగదారులకు మాత్రమే అందుబాటులో ఉంది. మీరు జియో ఫోన్ ఉపయోగిస్తుంటే ఈ ప్లాన్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు. మీరు స్మార్ట్‌ఫోన్‌లో జియో సిమ్ ఉపయోగిస్తే ఈ ప్లాన్ ప్రయోజనం పొందలేరు.

## కారు అతి వేగంగా నడిపినందుకు రూ. కోటి జరిమానా.. ఇక్కడ ఆదాయాన్ని బట్టి చలాన్!



%ుత్ఝటటఱఎ =బశ్రీవం%: ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి పట్టుబడితే, అతను తన ఆదాయాన్ని తక్కువగా చెబుతాడని భావిస్తుంటారు. కానీ ఇది నిజం కాదు. ఫిన్లాండ్ భద్రతా అధికారులు డిజిటల్ రూపంలో ఆదాయం, ఆస్తి గురించి సమాచారాన్నిసేకరిస్తారు. అప్పుడు వారు ఆదాయాన్ని బట్టి జరిమానాను నిర్ణయించవచ్చు..భారతదేశంలో మీరు ఎంత ప్రభావవంతమైనవారైనా, ధనవంతులు అయినా ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే పోలీసుల నుండి తప్పించుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. పైగా ఒక వేళ పట్టుబడినట్లయితే ధనవంతులకు, సామాన్యులకు చలాన్లు ఒకే విధంగా ఉంటాయి. అందరికి రూల్స్ సమానంగా ఉంటాయి. కానీ ప్రపంచంలోని ప్రతిచోటా ఇలా ఉండదు. నియమ నిబంధనలు వేరుగా ఉంటాయి. మీరు ఎంత ధనవంతులైతే ట్రాఫిక్ జరిమానా ఎక్కువగా చెల్లించాల్సిన దేశం ఉంది. భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలలో జరిమానా మొత్తాన్ని ముందుగానే నిర్ణయిస్తారు. కానీ యూరప్‌లో ఉన్న ఫిన్లాండ్‌లో వ్యవస్థ భిన్నంగా ఉంటుంది. ఇక్కడ ట్రాఫిక్ చలాన్ లేదా జరిమానా మొత్తాన్ని ఆదాయం ఆధారంగా నిర్ణయిస్తారు.ఇది కూడా చదవండి: %+శీశ్రీ౧ూతీఱఎవ ౧శీఝఎ%: మళ్లీ లక్ష దాటనున్న బంగారం ధర.. హైదరాబాద్‌లో తులం ధర ఎంతంటే..దీన్ని చేస్తున్న ఏకైక దేశం ఫిన్లాండ్ కాదు. ఐరోపాలోని కొన్ని ఇతర దేశాలలో కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. కానీ ఆదాయ ఆధారిత ట్రాఫిక్ జరిమానాలను అమలు చేసిన మొదటి దేశం ఫిన్లాండ్. 1920లో ఆదాయ ఆధారిత జరిమానాలను అమలు చేసిన మొదటి దేశం ఫిన్లాండ్. ఫిన్లాండ్ నుండి నేర్చుకుంటూ స్వీడన్, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ వంటి ఇతర యూరోపియన్ దేశాలు కూడా త్వరలోనే ఈ వ్యవస్థను అమలు చేయనున్నాయి.ఆదాయం ఆధారంగా జరిమానా:ఫిన్లాండ్‌లో దీనిని ఫిన్నిష్ భాషలో 'పావసక్కో' అని పిలుస్తారు. అంటే రోజువారి ఆదాయాన్ని బట్టి జరిమానా ఉంటుంది. సాధారణంగా ఇక్కడ ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే జరిమానా వేయాలంటే వారి రోజు వారీ ఆదాయం లెక్కిస్తారు. దీని ఆధారంగా వారికి జరిమానా వేస్తారు. అయితే ఇతర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. నేరం ఎంత తీవ్రమైనది, నేరస్థుడి రోజువారీ ఆదాయం ఎంత వంటివి ఉంటాయి. అంటే వ్యక్తి ధనవంతుడైతే అతను ఎక్కువ జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. వ్యక్తి తక్కువ డబ్బు సంపాదిస్తే, అతను తక్కువ జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.డే-ఫైన్ విధానం ప్రభావవంతంగా ఉందా?మీరు పేదవారైనా లేదా ధనవంతులైనా జరిమానా ప్రభావం ఉంటుందని ఈ వ్యవస్థ నిర్ణయిస్తుందని ఆ దేశ ప్రభుత్వం విశ్వసిస్తుంది. ఇది న్యాయమైన పద్ధతిగా పరిగణిస్తారు. ఇది మాత్రమే కాదు, ఇది ప్రభుత్వ ఆదాయాన్ని కూడా పెంచుతుంది. చివరగా అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ వ్యవస్థ రోడ్డు ప్రమాదాలను కూడా తగ్గిస్తుంది. ప్రపంచంలోనే అతి తక్కువ రోడ్డు ప్రమాద మరణాల రేటు ఉన్న దేశాలలో ఫిన్లాండ్ ఒకటి. ఫిన్లాండ్‌లో లక్ష మందికి 3.8 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇది ప్రపంచ సగటు 17.4 కంటే చాలా తక్కువ.ఇది కూడా చదవండి: గుడ్‌న్యూస్.. మీ వాహనంపై చలాన్లు ఉన్నాయా? సగం డబ్బులు మాఫీ!ఆదాయాన్ని ఎలా కనుగొనాలి?ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి పట్టుబడితే, అతను తన ఆదాయాన్ని తక్కువగా చెబుతాడని భావిస్తుంటారు. కానీ ఇది నిజం కాదు. ఫిన్లాండ్ భద్రతా అధికారులు డిజిటల్ రూపంలో ఆదాయం, ఆస్తి గురించి సమాచారాన్నిసేకరిస్తారు. అప్పుడు వారు ఆదాయాన్ని బట్టి జరిమానాను నిర్ణయించవచ్చు. రోజువారీ ఆదాయం సాధారణంగా పన్ను మినహాయింపు తర్వాత నెలవారీ ఆదాయంలో 1/60 వంతుగా లెక్కిస్తారు. అప్పుడు జరిమానా నిర్ణయించిన రోజు రోజువారీ ఆదాయంతో గుణిస్తారు. ఎవరైనా 20 రోజుల పాటు జరిమానా విధిస్తే అతని రోజువారీ ఆదాయం 100 యూరోలుగా పరిగణిస్తే అతను మొత్తం 2,000 యూరోల జరిమానా చెల్లించాలి. ఈ పద్ధతి ధనవంతులకు కూడా జరిమానాను ప్రభావవంతంగా చేస్తుంది. తద్వారా చట్టం అందరికీ సమానంగా ఉంటుంది. అతివేగంగా వాహనం నడిపినందుకు కోటి రూపాయల జరిమానా:దాదాపు 2 సంవత్సరాల క్రితం 76 ఏళ్ల ఫిన్నిష్ మిలియనీర్ ఆండర్స్ విక్లాఫ్ కు అతివేగంగా కారు నడిపినందుకు 1,21,000 యూరోలు (సుమారు రూ.1.1 కోట్లు) జరిమానా విధించారు. అతను నిర్దేశించిన పరిమితి కంటే గంటకు 30 కి.మీ. ఎక్కువగా వాహనం నడిపాడు. ఈ జరిమానా ప్రపంచవ్యాప్తంగా వార్తల్లో నిలిచింది. విక్లాఫ్ ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త. అతని మొత్తం సంపద దాదాపు కోటి యూరోలు ఉంటుందని అంచనా. అయితే 2018లో విక్లాఫ్ కు కూడా అతివేగంగా వాహనం నడిపినందుకు 63,680 యూరోల జరిమానా విధించారు.

## గుడ్‌న్యూస్.. మీ వాహనంపై చలాన్లు ఉన్నాయా? సగం డబ్బులు మాఫీ!



%ుత్ఝటటఱఎ జష్టుశ్రీశ్రీఖఅం%: ప్రభుత్వం సామాన్యులకు చాలా సులభమైన, ఉపశమనం కలిగించే మార్గాన్ని అందిస్తోంది. అదే లోక్ అదాలత్. ఇలాంటి సమస్యలు, కేసులను సులభంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేశారు. లోక్ అదాలత్ అనేది ప్రజల కోర్టు. ఇది కేసులను సామరస్యంగా పరిష్కరించుకునే.. చాలా మంది ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తుంటారు. పోలీసులు ఎంత కఠినమైన నిబంధనలు పెట్టినా.. రూల్స్ తుంగలో తొక్కుతుంటారు. అలాంటి వారిపై ట్రాఫిక్ పోలీసులు కటినంగా వ్యవహరిస్తుంటారు. సాధారణంగా చాలా మంది హెల్మెట్ ధరించరు. అలాగే త్రిబుల్ రైడింగ్ కూడా చేస్తుంటారు. దీంతో పోలీసులు వారికి చలానాలు విధిస్తుంటారు. అలాగే నో పర్కింగ్ ప్రాంతాల్లో కూడా పార్క్ చేయడం వల్ల పెనాల్టీ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇలా ఎన్ని పెనాల్టీ ఛార్జీలు ఉన్నా చెల్లించకుండా అలాగే ఉంటారు. అలాంటి వారి కోసం పెనాల్టీ ఛార్జీలను తగ్గించుకునేందుకు ఓ అవకాశం ఉంటుంది. అందులో దాదాపు 50 శాతం వరకు డిస్కౌంట్‌తో చలానాలు చెల్లించవచ్చు. అయితే గతంలో తెలంగాణలో భారీగా చలాన్లు నమోదు అయిన నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు 50 శాతం డిస్కౌంట్‌తో చెల్లించేందుకు అవకాశం ఉంటుంది.ప్రభుత్వం సామాన్యులకు చాలా సులభమైన, ఉపశమనం కలిగించే మార్గాన్ని అందిస్తోంది. అదే లోక్ అదాలత్. ఇలాంటి సమస్యలు, కేసులను సులభంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేశారు. లోక్ అదాలత్ అనేది ప్రజల కోర్టు. ఇది కేసులను సామరస్యంగా పరిష్కరించుకునే ఒక వేదిక. దీనిని "ప్రజా న్యాయస్థానం" అని కూడా అంటారు. సాధారణంగా కోర్టులో పెండింగ్‌లో ఉన్న లేదా న్యాయస్థానంలో దావా వేయడానికి ముందు దశలో ఉన్న కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చు.